క్లుప్తంగా

ఏఐవైఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా మహేందర్

యాదగిరిగుట్ట: అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కోశాధికారిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన పేరబోయిన మహేందర్ యాదవ్ నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్ (తేరాపంత్ భవన్)లో జరిగిన రాష్ట్ర రెండవ మహాసభలో పేరబోయిన మహేందర్ యాదవ్‌ను రాష్ట్ర కోశాధికారిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా నర్సింహ

భువనగిరి రూరల్ : మండలంలోని బండ సోమవారం గ్రామానికి చెందిన దాసరపు నరసింహ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మంగళవారం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాహుల్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోద శ్రీనివాస్‌గౌడ్, చిన్నం శ్రీనివాస్, మచ్చ నరసింహగౌడ్, సిరికొండ శివకుమార్, జువ్వగాని శ్రీధర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

భువనగిరి రూరల్ : వలిగొండ నుంచి బీబీనగర్ వెళ్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వాహనాన్ని మంగళవారం పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయకుల వాహనాలు కూడా తనిఖీ చేయాలన్నారు.
గుండాల : ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండల కేంద్రంలో వాహనాలను మంగళవారం ఫ్లయింగ్ స్క్వాడ్ సయ్యద్ సఫియోద్దిన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో పీసీ ఆసిఫ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఓడించాలి

భువనగిరి రూరల్ : తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి మరిచిన బీఆర్‌ఎస్‌ను ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్ లో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశాన్ని మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, కృష్ణ, కొండమడుగు నాగమణి, వెంకటేశం, సిలువేరి ఎల్లయ్య, వెంకటేష్, మోట ఎల్లయ్య, అంజిరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప సభకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం మండలంలోని పంతంగి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి, నాయకులు శివకుమార్, నిరంజన్, సంపత్, ఆనంద్, వంశీ, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన బయ్యని సత్యనారాయణ తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు సీఈఐఆర్ విధానంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి సెల్‌ఫోన్ ఆచూకీ కనిపెట్టి ఎస్‌ఐ నాగరాజు మంగళవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది రామచంద్రయ్య, పద్మ ఉన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను వివరించాలి

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని.. పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌గౌడ్ అన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో బూత్, వార్డు కమిటీలు, గ్రామశాఖ అధ్యక్షులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశాల్లో కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, మల్లేష్, నాగరాజు, మాధవరెడ్డి, మల్లేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవం

మోటకొండూర్: మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, ఏటీపీ మమత, భాగ్యలక్ష్మీ, గీత, నవనీత, సృజన, శైలజ, అరుణ, పూర్ణిమ, లక్ష్మీప్రభ, స్వప్న తదితరులు పాల్గొన్నారు .

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురంలోని పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం సందర్శించి తహసీల్దార్ డి.రాంప్రసాద్ పరిశీలించారు. ఆయన వెంట గిర్దవార్ కె.సుమన్, బీఎల్‌ఓ బీసు రాంబాబు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండలంలోని ఆత్మకూరు (ఎం), సింగారం, కొరటికల్, మొరిపిరాల, మొదుగుకుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎంపీడీఓ ఎండీ నిరంజన్, సెక్టోరియల్ అధికారి ఎస్.శిల్ప పరిశీలించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి పెండెం విగ్నేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పంజాల నాగమణి, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళులు

భువనగిరిటౌన్ : పట్టణంలో ఇందిరా గాంధీ వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, డీసీసీ కార్యదర్శి మహ్మద్ మజహార్ పాల్గొన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసి వృద్ధులకు బెడ్లు పంపిణీ చేశారు.
మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొణతం నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, నాయకులు అవిశెట్టి కిరణ్, అంజయ్య, నర్సింహ, అంజయ్య, మొరిగాల మహంకాళి, సోమలింగాచారి, బందెల రవి, నిమ్మల రమేష్, కూరెళ్ల నర్సింహ్మ, గుండు రాజేష్, తొంట నరేష్ పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల


భువనగిరిటౌన్ : ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

శేఖరరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.
రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పున్న నరసింహ, డీసీసీ నాయకుడు తాటిపాముల శేఖర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దులు, కార్యదర్శి నిమ్మల మధు, కొరబోయిన మధు, పున్న అంజయ్య, మిర్యాల నరేష్, తాటిపాముల కిరణ్, ఆవనగంటి ప్రవీన్, గుంటోజు మధు, ఎడ్ల సురేందర్‌రెడ్డి, మహేష్, నవీన్ పాల్గొన్నారు.
వలిగొండ : దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివి అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం


మోత్కూరు : ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇందిరా వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వాకిటి అనంత రెడ్డి, పాశం సతి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, కంకల కిష్టయ్య, బంతిని సహదేవ, గరిసె రవి పాల్గొన్నారు.
చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మగౌడ్, బోయ దేవేందర్, రాజీవ్ ట్రస్ట్ ప్రధానకార్యదర్శి ఎంఏ.ఖయ్యూం, ముప్పిడి సైదులుగౌడ్, నల్ల నర్సింహ్మ, కేతరాజు అచ్చయ్య, లందగిరి భీమయ్య, దయాకర్, రాజేష్, చామకూర రాజయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ కష్టాలే

- గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి

బొమ్మలరామారం : ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలో పిల్లిగుండ్ల తండా, చౌదర్‌పల్లి, మాచన్‌పల్లి, నాయకుని తండా, లక్ష్మీతండా, తిమ్మాపూర్, బోయిన్‌పల్లి, ప్యారారం, మునీరాబాద్, గద్దరాళ్ల తండా, సోలీపేట్, చీకటిమామిడి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ స్కీంలను ప్రజలు నమ్మడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి చిరునామాగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కల్లూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్ర


ప్రచారం నిర్వహిస్తున్న విప్ గొంగిడి సునీత

మౌళి, పోలగాని వెంకటేష్ గౌడ్, కుషంగల సత్యనారయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, గుర్రాల లక్ష్మా రెడ్డి, ఎంపీటీసీ అనిత ఈశ్వర్ గౌడ్, నర్సింహులు, దామోదర్ గౌడ్, మన్నె శ్రీధర్, రాగుల బల్‌రామ్, సర్పంచ్‌లు మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, కళ్యాణి పాండు నాయక్, కృష్ణ, నవీన్ గౌడ్, కట్టా శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, రాంరెడ్డి, శ్రీనివాస్, హరికా లక్ష్మారెడ్డి, కొండోజు ఆంజనేయులు, మేడబోయిన గణేష్, ప్యారారం రాములు, జూపల్లి భరత్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, ప్రస్తుత వార్డు మెంబర్లు దేప శ్యామ్, గంగగారి గణేష్‌తో పాటు పలువురు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ విజయ్‌కుమార్, అత్తాపురం భూపాల్‌రెడ్డి, మేఘన ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి లచ్చిరెడ్డి, స్వామిగౌడ్, రాజేష్, మైసయ్య, మహేష్, మల్లారెడ్డి, నర్సింహ, ముస్తఫా, కలీం, రవీందర్ రెడ్డి, జంగయ్య, అశోక్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సబ్బండవర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం


ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని మెహర్‌నగర్, జలాల్‌పురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ నాయకులు చెప్పే అబద్దపు మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అనంతరం కనుముకుల సర్పంచ్ కోట అంజిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 15 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు సిర్పంగి స్వాతివెంకటేశ్, పర్నె రజిత మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, నాయకులు ఆకుల రాంచంద్రం, భైరు బాలరాజు, రెవెల్లి శ్రీను, సిర్పంగి మహేశ్, లింగస్వామి, నర్సింహ, కొయ్యడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి గెలుపునకు కృషిచేయాలి

వలిగొండ : వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సంగెం, వర్కట్‌పల్లి, జాలుకాల్వ, చిత్తాపురం, పులిగిల్ల, ఆరూరు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్‌రెడ్డి, గూడూరు శివశాంత్‌రెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, కీసర రామ్‌రెడ్డి, సూర్యకాంతి వెంకట్‌రెడ్డి, పెనుమటి మమతా, చెరుకు శివయ్య, నాగరాజు, మల్లేష్, ఎల్లయ్య, కాసుల కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్ : ధాన్యం కొనుగోలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి అనురాధ అన్నారు. మండలంలోని సాదువెల్లి గ్రామంలో అజీవ మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎమ్ వినయ్ కుమార్, పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య, చొల్లేరు ఎంపీటీసీ కొక్కల కొండ అరుణ, ఏఈఓ ప్రణయ్ రెడ్డి, అజీవ ఎఫ్‌పీఓ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట, కప్రాయపల్లిలో ఎఫ్‌ఎస్‌సీఎస్ మోత్కూరు ఆధ్వర్యంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ కొణతం వరలక్ష్మి మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య, సిబ్బంది పెండెం నరహరితో పాటు రైతులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్టరూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అనురాధ

అడ్డగూడూరు : కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం మండల మాజీ కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు డి.రేపాక, కోటమర్తి, ధర్మారం, చౌల్లరామారం గ్రామాల్లోని ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.


ఆత్మకూరు(ఎం) : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ కొణతం వరలక్ష్మి

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

మోత్కూరు : కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య అన్నారు. మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌లో, బుజిలాపురం, అనాజిపురం, పొడిచేడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఉమా మహేశ్వర్, సూపర్‌వైజర్ శివకుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

- భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌మార్‌రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ నుంచి పద్మశాలీ చేనేత కార్మిక సంఘం, పవర్ లూమ్, హ్యాండ్ లూమ్, యువజన, మహిళా సంఘం నాయకులు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశం, పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, అర్బన్ కాలనీ అధ్యక్షుడు అమృతం ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు బడుగు నర్సింహ, యువజన సంఘం అధ్యక్షుడు గుజ్జ లింగం, కోట నరేందర్, పెంట నరహరి, గుర్రం వెంకటేష్, పెండెం సోమయ్య, గుర్రం సురేష్, సామల పోశయ్య, కోట భిక్షపతి, సామల శ్రీనివాస్, బింగి నరహరి, నక్క విఠల్, బాలరాజు, బిట్ల స్వరూప, అమృతం అంబిక, కొండ హరిత


భువనగిరిటౌన్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి : కుంభం

బీబీనగర్ : నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు బేధాభిప్రాయాలు పక్కన పెట్టి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు సత్తిరెడ్డి, శ్యామ్‌గౌడ్, రవికుమార్, అచ్చయ్య గౌడ్, బస్వయ్య, లక్ష్మయ్య, ఆగమయ్య, మనోహర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆలేరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని మంతపురి, శర్బనాపురం, గొలనుకొండ, తూర్పుగుడెం, కొల్లూరు, మందనపల్లి, టంగుటూరు, శారాజీపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరులో ఏళ్ల గడుస్తున్న రైల్వే అండర్‌పాస్ ఊసేలేదన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. ఆలేరులో భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలవబోతుందన్నారు. ఈ


సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

కార్యక్రమంలో టీపీసీసీ జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ అశోక్, ఎగ్గిడి శ్రీశైలంచ వెంకేటేశ్వర్లు, ఎంపీటీసీ ప్రశాంత్, తుంగ బాలు, కూళ్ల నర్సింహులు, పేరపురాములు, స్వామి, చందు సతీష్, జహంగీర్, అజెయ్, సంపత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలించొద్దని ధర్నా

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామ బిక్కేరు వాగు నుంచి ఇసుక తరలించొద్దని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జాల కుమారికి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాగునుంచి ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ, అంజయ్య, ఖలీల్, బాలయ్య, యాకన్న, నర్సయ్య, ఎల్లయ్య, కె.రామయ్య, ఎర్ర ముత్తయ్య, సోమయ్య, సోమనర్సయ్య, అనిల్‌కుమార్, కృష్ణ, సోమిరెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు అరికట్టాలని వినతి

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలోని డైమండ్ చికెన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం కార్మికులపై చేస్తున్న అరాచకాలను, వేధింపులను అరికట్టాలని కోరుతూ చికెన్ కంపెనీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో చికెన్ కంపెనీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఉప్పల నర్సయ్య, మధు, గణేష్, భా గ్యమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

టీపీఓ, అటెండర్‌పై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో . టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో 36 సంవత్సరాలు అటెండర్‌గా పనిచేస్తున్న పట్టణానికి చెందిన రాయాజ్‌పై, 10 సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్న టీపీఓపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం పట్టణానికి చెందిన వడిచెర్ల శరత్‌కుమార్ కలెక్టరేట్ వినతి పత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా ఇక్కడే పనిచేస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : మునుగోడులో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో మంగళవారం ఆ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో శాగ చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఊడుగు యాదయ్య, మన్నె ప్రతాప్‌రెడ్డి, బత్తుల జంగయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కట్ట కృష్ణ, రాధారపు సత్తయ్య, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, సహదేవ్, అశోక్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలలో ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాలికలకు మహిళా సాధికారతపై మంగళవారం జిల్లా మహిళా సాధికారికత బృందం, జిల్లా సఖి కేంద్రం బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు నిఖిత, భార్గవి, మనీషా, సఖి కేంద్రం సిబ్బంది రమాదేవి, పాఠశాల ప్రత్యేక అధికారి సీహెచ్.యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఏఐటీయూసీ పోరాటం

యాదగిరిగుట్ట: కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, కార్యవర్గ సభ్యుడు బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, కృష్ణ, మహేందర్, పెంటయ్య, బంగారి, గోపగాని రాజు, నర్సింహ, ఎర్ర శ్రీను, ఎస్.రాములు, చందునాయక్, సత్తిబాబు, తుమ్మల ఇస్తారి, సాయినాథ్, ప్రదీప్, సురుపంగ అండాలు, కొన్నె అయిలమ్మ, కళమ్మ పాల్గొన్నారు.
భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, శోభన్ బాబు, భాస్కర్, నర్సింహ, సత్తయ్య, ముంతాజ్ బేగం, సంధ్య, లక్ష్మి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రాజాపేట : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసులు సైబర్ నేరాలు, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్‌ఐ మైసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
అడ్డగూడూరు : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ డి.నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగభూషణ్‌చారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించాలి


ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న ఏసీపీ

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య అన్నారు. మండలంలోని పోర్లగడ్డతండా, జనగాం, పుట్టపాక, సర్వేల్, గుజ్జ గ్రామాల్లో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ మహేష్, తహసీల్దార్ కృష్ణ, ఎస్‌ఐ రాఘవేంద్ర, ఎంపీఓ నర్సింహ రావు, ఏఎస్‌ఐ శ్రీనివాస్, లింగారెడ్డి, సింగం, నరేష్ పాల్గొన్నారు.

పారామిలటరీ బలగాల కవాతు

బొమ్మలరామారం : మండలంలోని పలు సమస్యాత్మక మర్యాల, పిల్లిగుండ్లతండా, చీకటిమామిడి, చౌదర్‌పల్లి గ్రామాల్లో మంగళవారం భువనగిరి రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ శ్రీని వాస్‌రెడ్డి, సీఐఎస్ఎఫ్ పారామిలటరీ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

32వ సారి రక్తదానం చేసిన కురుమేటి నవీన్

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృ దేవోభవ-పితృ దేవోభవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కురుమేటి నవీన్ మంగళవారం 32వసారి రక్త దానం చేశారు. హైదరాబాద్‌లోని అమృతా ఆస్పత్రిలో సింధు అనే గర్భిణికి బి-పాజిటివ్ రక్తం అవసరం ముందని నవీన్‌కు ఫోన్ చేయగా వెంటనే ఆయన ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి


భువనగిరి : వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోడ బుచ్చిబాబు, భువనగిరి నగర కార్యదర్శి మాకోలు మణికంఠ, నాయకులు సాయికిరణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.
రామన్నపేట : విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ అన్నారు. మంగళవారం సర్దార్ వల్లబాయిపటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నర్సింహరావు, జీవీ రావు, నగేష్, పరశురాం పాల్గొన్నారు.
వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దంతూరి సత్తయ్య, రాచకొండ కృష్ణ, మారోజు అనిల్ కుమార్, వెంకటేశం, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో బీజేపీ జెండా ఎగురవేయాలి

భువనగిరి : భువనగిరిలో బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరు నారాయణరెడ్డికి ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, పార్లమెంట్ ఇంచార్జి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, జిల్లా ప్రధాన నర్ల నర్సింగ్‌రావు, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా,


మాట్లాడుతున్న సోము వీర్రాజు

నాయకులు చిక్క కృష్ణ, బలరాం, ఉమాశంకర్ రావు, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవితా నర్సింహ్మచారి, సుమ వెంకటేశ్వర్లు, ఉడత భాస్కర్, లక్ష్మణ్, పట్నం దిలీప్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండె శ్రీను అధ్వర్యంలో కొండల్, సాయిలు, వెంకటేష్, చంద్రయ్య, ఎస్కే జమాల్, మైసయ్యలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, బొమ్మరపు బాలరాజ్ సీనియర్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్, గుల్లని రాజు, రాంపల్లి అరుణ్, పండగ కిరణ్, గంజి సందీప్, ఎస్ కె యాకూబ్, ర్యాకల నరసింహ, రాంపల్లి మల్లేష్, ఉడుత రాజు, కోట గోవర్ధన్, ఎస్.కె అహ్మద్, ఓరిగంటి వెంకటేష్, ఎక్రిష్ణ పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండలానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్ నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మల్ల క్రాంతి, పంజాల రాజు, నాతి వినయ్, కొమ్మరాజు ఉదయ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, యాస ఇంద్రారెడ్డి, నాయకులు కోరె వెంకన్న, తవిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.